The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

తూప్రుపుబజారు, హైదరాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥చందారూ	౬-౦-౦
అర్థ ,, ,,	౩-౦-౦
విడి ప్రతిక	౦-౧-౦

GOLKONDA PATRIKA

HYDERABAD, Dn.) THURSDAY 30-8-1934

102471

ప్రాతపత్రికకు వెల ప్రత్యేకము

సంపుటము ౯ } శా.శ.౧౮౫౬ శ్రీభావనామసం॥ శ్రావణ బ॥ ౬ గురువారము ౨౪-౧౧-౪౩ఫ. { సంచిక ౩౨

హిందీ ప్రలాపం

సుబ్రహ్మణ్యశాస్త్రిగారు

ఇది యిప్పుడు తెలుగుదేశాన్ని మునిగిస్తోంది. ఆంధ్ర దక్షిణదేశం మొత్తంమీదే దీనిమూలాన ముప్పు రావచ్చునన్నా కాని తెలుగుదేశంలో చాలాయెక్కువ "హిందీపరీక్షలకు" తెలుగువారిసంఖ్యలో కలిస్తూ అందరికన్న ఎక్కువ సంఖ్య పెరుగుతూవుందన్న కలగాపులగప్పు పట్నాలమీదమాత్రమే పడి పూయకుంటే దీన్ని లెక్క చేయవలసిన అవసరం అంతగా లేకపోవును. కాని జాతీయమైన తెలుగుభాష ఈ పాపాలేవ పల్లెటూళ్ళమీదకూడా యిది ప్రళయతాండవం చేస్తోంది. సైతుకూడా పూర్తిగాని పల్లెటూరివారనేకులు హిందీలో పెద్దపెద్ద పరీక్షలిచ్చి పట్టాలు సంపాదించుకుని వున్నారు. తెనుగులో నాలుగుఅంకులైనా ఉక్తలేఖనం సరిగా రాయలేని పల్లెపడుచులుకూడా హిందీపట్టభద్రురాళ్ళయి తెనుగుభాషకీ వాఙ్మయానికీ తీరనినష్టం కలిగిస్తున్నారు. ఇంతవరకూ ఆధునికొంత యువకులు తెలుగు భాషలో పాండిత్యం సంపాదించడంమాని, తెనుగులో గ్రంథాలు రచించడం తెనుగు సద్దిరించడంమానీ విచారిస్తూవుండగా వారిప్పుడు హిందీవ్యామోహంలోపడి తమ ఆంధ్రత్వాన్ని చంపుకుంటున్నారు. హిందీపుస్తకాల్నుకొనడంలోనూ హిందీపత్రికలు తెప్పించడంలోనూ యెంతోమంది తెనుగువారు చూపుతూవున్న ఉత్సాహం హిందూస్థానీలకుకూడా వుండదేమో అనిపిస్తోంది. ఈ ఉపద్రవం చాలనట్టు ఆంధ్రపత్రిక తెనుగు రచనలకే ఉద్దేశించబడ్డ స్థలంలో హిందీవ్యాసాలను ప్రకటిస్తూ అదియేమనిపించుకుంటుందో సరే—దాన్ని ఆహారంగా ప్రకటిస్తోంది.

హిందూస్థానీలు తమమాతృభాషను దక్షిణభారతీయులమీద వేసి రుద్దుతున్నారంటే అది వారి ఆత్మాభిమాన మాత్రమే [illegible] కాని హిందీ అంటే తమవారు [illegible] వుండవలసినంత [illegible] న్నారు. వారా మాటిమాటికి ఆ పత్రిక పత్రికలు తెనుగుదేశంలో అయినా ప్రేమించి పుట్టి [illegible] ప్రారంభంకాని రోజు కనబడదు. హిందీప్రచారకులు హిందీని తప్పకుండా—విధిగా నేర్చుకోవాలని మనవాళ్ళకి పదిపన్నెండుచోట్లనైనా బోధచెయ్యని రోజు లేదు. ఇది యింతటితో ఆగినా కొంతమేలే అనుకోవచ్చు, కాని యీ ప్రచారకులు హిందీలోపడి కొట్టుకుపోతూ తెనుగుమీద ద్వేషం చిమ్ముతూ, నిరాదరణా, ఉదాసీనత్వమూ కనపరుస్తూ వాటిని హిందీని అభ్యసించేవాళ్ళకూడా నష్టపరుస్తున్నారు. డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు వంటివారి తోవ్వటి చెయ్యడంలో వొక వారు.

"కొత్త పోయినా యిప్పుడు తెనుగుపత్రికలు విపరీతంగా పెరిగిపోతున్నాయి"

"మరేపత్రికలు కావాలండి మనకి?"

"హిందీపత్రికలు"

అని ఝంకారంగా చెప్పినప్పుడు ఇక సామాన్యప్రచారకుల సంగతి చెప్పడానికేముంది?

ఇంతకీ హిందీని సామాన్యభాషగా స్వీకరించాలంటే దేశంలో ప్రస్తుతం యీ సామాన్య భాషయొక్క ప్రసక్తి యెంతవరకు? సామాన్యభాష అనగానే దానికి చాలాస్థలాల్లో ప్రవేశంవుండదని, సామాన్యవిషయాల్లోనే దాని అవసరం అని స్పష్టపడుతోంది. దేశీయుల నిత్యజీవితంలో దానికిస్థానం లేదు. అందుచేత దేశీయుల మాతృభాషకంటే దానికి నిన్న పదపోషణానికి ఉపయోగపడని యెంతమాత్రమూ లేదు. అక్కడక్కడా సామాన్యభాషావసరం వున్నవారైనా వేయింటి కొకరైనా వుంటారో వుండరో. అలాంటిభాషకి యింతప్రచారమూ, యింత ప్రాముఖ్యమూ యెందుకూ!

ఎంతమ ప్రయత్నంలో—తెనుగుకప్పు మరేభాషా తెనిగించడానికి యెంతపట్టులో వీలుపడదో వసతిచేయగలిగిందంటే ఆ అక్కడ అధమపక్షం దైవప్రార్థనఅయినా హిందీలో చెయ్యడం, ఎలాంటిపంక్తికి వార్షికోత్సవం జరిగినా అందులో వొక హిందీనాటకమో, చివరి కందులో వొక హార్మోనియం పాట పాడడం, ప్రతీసభలోనూ హిందీలో మాట్లాడదలుచుకుంటున్నారు. వొక గ్రంథాలయం వుందంటే అందులో తెనుగు గ్రంథాల స్థానాన్ని హిందీగ్రంథాలకివ్వడం, హిందీపుస్తకాలను దిద్దిచ్చికొని తెనుగుపుస్తకాలను ఉచితంగాయిమ్మని ప్రకటన కర్తలను పీడించడం, తెనుగుభాషను బోధించడానికి తగినంతమంది పండితులున్నా లేకపోయినా ప్రతిపాఠశాలలోనూ హిందీ బోధించేయేర్పరచడం, తెనుగుపండితులకంటే హిందీప్రచారకులకు ఎక్కువ దక్షిణాలివ్వడం, స్త్రీపరీక్షలకూడా హిందీని ప్రవేశపెట్టడం,—ఇదంతా సామాన్యభాష అయిన హిందీకి తెనుగుదేశంలో జరగవలసిన మర్యాదలేనా?

[illegible] హిందీని ప్రోత్సహిస్తూవున్న ఆంధ్రప్రముఖుల్ని ఈ [illegible] యోచించరా? గాంధీగారు హిందీ [illegible] and publish! తెనుగేలా పోతే వారికేమి!

అన్యప్రాంతీయ భాషలమీద హిందుస్థానీలో సామాన్యభాషయొక్క అవశ్యకతకలిగిందంటే బానకటలాడే అవసరంలేకపోయిన అప్పుడుదేనికి అపదవిరాజ్యానికి అవసరం వున్నారూ [illegible] వస్తుంది పదవిచేపట్టగా మళ్ళీ పనికలవారింటూరో మాదిరివారాకేదాన్ని [illegible] నేర్పు కునితీరతారు. అప్పుడు అలాంటివాళ్ళకి సౌకర్యాలు కలిగించడానికి ముందు అన్యదేశాలలో యిట్లాగ అన్నకార్యం చేయకపోవలసిన అవసరం యేముందీ!

ప్రభుత్వంవారు ఇంగ్లీషుభాషకి అలాంటిపదవి కల్పించాలని అధికారరీత్యా ప్రయత్నాలు చేస్తున్నారు. కనుక దేశీయమైన హిందీభాషకు యిట్టి ప్రోత్సాహం చెయ్యడం అవసరం అంటారా? ఇది చాలా దుర్బలవాదం. ఏమంటే మనం సర్వవ్యవహారాలూ ఇంగ్లీషులోనే జరపుకోవాలని దొరతనం వారు మనల్ని నిర్బంధపెట్టడంలేదు. ఇంగ్లీషు మన జనసామాన్యాన్ని కేవలం అంటుకోలేదు. మన యూనివర్సిటీల విద్యావిధానంలోవున్న లోపాన్ని చూస్తే దొరతనంవారికి అలాంటి ఉద్దేశంవుందని చెప్పడానిక్కూడా అవకాశాలు కనపడవు. వున్నా పరభాషని ఏర్పరచుకోడానికి మనకి అధికారమూ, అవకాశాలూ లేకపోలేదు. మనం యెన్ని తిప్పలుపడి హిందీని నెత్తిమీద పెట్టుకున్నా ఇంగ్లీషుకి ఇప్పుడు ఉన్న స్థానం అవుతూ వున్నపదవి రాజ్యాంగవిధానంలో మార్పు సూచించబడితేగాని నిర్మూలించబడదు. అంతవరకూ హిందీకి మన నెత్తికెక్కే అవసరం మరో ప్రయోజనం కలగదు.

ఇలాంటి సంగతులెన్నో యోచించుకోవలసి వుండగా మనవారు ఇలాగ అక్రమ వక్రప్రయత్నాలు చెయ్యడంయెందుకో బోధపడదు. ఏంచేస్తున్నారూ అంటే చూడండి.

౧

మనవారు హిందీపాఠశాలల్లో హిందీతప్ప మరేయితర భాషా మాట్లాడకూడదట

"సోదరులారా! ఈ హిందీ కుటీరమునందు యెవరును యెప్పుడును హిందీయేతప్ప మరియేయితర భాషయును మాట్లాడకూడదు. అట్లుమాట్లాడవలసివచ్చినపుడు లోపలగాక బయటనే మాట్లాడునట్లుగా యీ కుటీరమువారు కోరుచున్నారు

ఇట్లు [illegible] మండలము, సోదరులు [illegible] హిందీకుటీరము (రామచంద్రపురం, గోదావరి)

తెనుగుపాక గ్రామంలోది ఇప్పుడు వుందో లేదో చెప్పలేము ౩—౧—[illegible]౩ తేదీని ఆ గ్రామం దర్శించినపుడు ఈ అక్షరఫలకం చూడడం తటస్థించింది. అక్కడక్కడే శ్రీమాన్ పొంగోరి గోవిందరాజాచార్యులుగారు హిందీప్రచారకులుగావుండేవారు

౨

తెనుగుదేశంలో హిందీప్రచారం చేస్తున్న వారియుద్దేశం మన తెనుగువారు హిందీ నేర్చుకోడంమట్టుకే గాదు. మనవారు తెనుగును విడిచిపెట్టి హిందీనే వ్యావహారిక భాషగా స్వీకరించాలట చూడండి

"[illegible] నగరం ౧౧ —[illegible]లో హిందీభాషాభిమానులు సభచేసిరి. శ్రీసపాటి సుబ్బారావుగారు ఉపన్యసించిరి. దక్షిణదేశములోనివారు హిందీభాషను కేవలము గ్రాంథికముగా వాడుచున్నారే, గాని వ్యావహారిక భాషగ వలవరము కొవుట లేదని చెప్పచున్నారు. [illegible] ౧ న తేదీని [illegible]లో హిందీసాహిత్య సమ్మేళనము ...."

ఇది శ్రీ[illegible] ౨౮—౧౧—౩౨ తేదీ ఆంధ్రపత్రికలో పన్నెండో పేజీ నాలుగోకాలంలో పడింది

రంగంటల లాకెంబరు

ఇలాగ యీ హిందీప్రచారకులు, దాక్షిణాత్యులు తమ తమ మాతృభాషలను విడిచిపెట్టి, మరచిపోయి హిందీలోనే సర్వవ్యవహారాలు జరుపుకొనేటట్టు చెయ్యడానికి చాలా కృషిచేస్తున్నారు. ఇందుకోసం వుపన్యాసాలు చేస్తున్నారు. పత్రికలు ప్రచురిస్తున్నారు. పాటలు చెలుతున్నారు. దేశభాషలు జాతీయతకి అడ్డువస్తున్నాయని నిరసిస్తున్నారు. వీరియుద్దేశం యిదేఅని దానికి సాక్ష్యం కావలిస్తే తెనాగరాలు [illegible] బరు టి ఆర్ వెంకటరామ శాస్త్రిగారి లేంచేపొప్పలో వినండి

"మద్రాసు, మే ౧౧ —...... . ..అధ్యక్షు (శాస్త్రిగారు) చెన్నపురిపౌరుల పక్షమునయాత్రికులకు స్వాగతమొసగుచు ఉత్తరదేశసంచారమున వారలొనర్చిన ప్రచారమును సమర్థించిరి. భారతవర్షమున రాష్ట్రభాష కాగలిగిన భాష యేదైయుండినచో అయ్యది హిందీభాషయేయనిరి. పల్లెలందును, హిందీభాషనభ్యసించి, హిందీయందే సర్వవ్యవహారములను జరుపుకొనుటయు, కోర్టులు మొదలగువానియందు రాజకీయభాషగా చేర్పడుటయు యిరువదియొక్కదె సంవత్సరములో [illegible] యుగకలదని తాము విశ్వసింపజాల మనిరి. కాని [illegible] స్వపరిపాలనము వచ్చినను సామాన్యభాషగ వ్యవహరించుటకు హిందీభాషకే అవకాశము కలదనియు పలికిరి."

౧౧—౫—౩౮ ఆంధ్ర పత్రిక, ఆయిదోపేజీ, మూడోకాలం.

౩

భారతదేశభాష లన్నిటిలోనూ హిందీ చాలా పెద్దది—అంటే విశేషవ్యాప్తి కలదని, అంచేత భారతదేశంలో సామాన్యభాషాస్థానానికి యిదే అర్హమైనదని—ఇదొక్క వాదం. అందుకే దేశంలో కొంత విలువ యేర్పడ్డది. కాని అంతమాత్రాన మనలో ప్రతీవాడు దాన్ని నేర్చుకుని తీరాలని కట్టడించిన పని లేదు. ప్రపంచంలోనూ కూడా సామాన్యభాష యొక్క వ్యాప్తి చాలా స్వల్పంగా వుంటుంది. దాని అవసరం వుంటేవారికి చాలా చాలా కొద్దిమందివుంటారని మైనరిటీలుగానే వుంటున్నారు. దాని అవసరం వున్నవారైనా కూడా తమ మాతృభాషను అనుకూలంగా పోషించుకుంటూ కనుక్కున్న మాతృభాషను నేర్చుకుని, తమ అభ్యుదయమూ, ముక్తి దానిలోనే వున్నాయని, ప్రపంచంలో యేభాషైనా తనకు దాని తరువాతనే అని, దాని సరసని నుంచోడానికైనా వాటికి అర్హత లేదని, దానికంటే పరభాషని అధికంగా పూజించడం మాతృద్రోహమని భావించటమూ, సామాన్యభాష అవసరంవచ్చినప్పుడు మాత్రమే దాన్ని స్మరించడమూ—ఇది సభ్యదేశాలలోనూ, సభ్యజాతులలోనూ వుండేమర్యాద. ఇది యిలావుండగా విద్యానుభవంలో వుండడంవల్ల మాతృభాషలో వుండే మాధుర్యమూ జాతీయతా, శక్తీ, పదప్రయోగనవతా సారళ్యమూ అప్రయత్నంగా తెలుసుకోలేకపోవడం, పరభాషలో యెంతకృషి చేసినా యేలాంటివాడికైనా కొంతవరకేనా బోధపడవు. ఇలాంటి స్థితిలో ఇవాళే మొదలుపెట్టి రెండు, మూడేళ్ళలో మాటలు గాంధీగారు చెప్పడంవల్ల హిందీ నేర్చుకుని సారళ్యం పొందినట్టు పోవాలా అని దాన్ని ఆకాశానికి యెత్తి పెట్టడం తనకి మంతమాత్రమైనా వుండా పెద్దమనిషి చెయ్యవలసిన పనికాదు.

చూడండి, నాటకాలకు హిందీతప్ప మరోభాష పనికిరాదట.

"చెన్నపురిలోను తదితరప్రదేశము లందును, హిందీభాషలో నాటకము లాడబడుచుండుట వినుట ప్రోత్సాహకరము. ఇట్టి యేర్పాటులు హిందీభాషావ్యాప్తికి విశేషముగ తోడ్పడగలవు. దక్షిణహిందీప్రచారసభవారు సకలవిధముల వారు చెన్నపురిలో విక్టోరియాపురమందిరమున ప్రదర్శించిన 'వీర అభిమన్యు' నాటకము నటనాకౌశల్యమును ప్రదర్శించునటుల యొక అధ్యక్షత్వవహించిన రా॥ బ॥ సంబంధమొదలిగారు తెలిపినటుల నాటకప్రదర్శనమునకు హిందీభాష ఉపయోగపడునంత బాగుగ మరియొక భాష ఉపయోగింప దను [illegible] గాంధివర్యులు [illegible]"

ఇది ఆంధ్రపత్రిక [illegible] ౧౩—౮—౩౩ తేది ఆంధ్రపత్రికలో అరోపేజీ, [illegible] స్ఫుటంగా ముద్రించబడింది.

శ్రీమద్ధారా

హిందీ విశేషవ్యాప్తి కలదైవచ్చు, కాని హిందూదేశభాషలో దానికి ఉత్తమపదవి లేదు. తెనుగు హిందూదేశభాషల్లో మాధుర్యమైనదని ప్రఖ్యాతి పొందింది. ఆ దేశభాషల అంతా తెలుసుకున్న శ్రీకృష్ణరాయలు "దేశభాషలందు తెలుగు లెస్స" అన్నారు. దీన్ని అత్యుక్తి అనుకోవచ్చునా? ప్రపంచంలో వున్న భాషలన్నిటిని పరిశీలించిన పాశ్చాత్యులు తెనుగును "Italian of the East" అన్నారు. ఇలాంటి సందర్భంలో, ఆ తెనుగు మాత్రలేనా (బాధ్యతకూడా) గల పెద్దమనిషి మనకి ఏకైకదినపత్రిక అయిన ఆంధ్రపత్రికలో—అందులోనూ సంపాదకీయంలో యిలాంటి భావం ప్రకటించడం కంటే ఆత్మహత్య లేకేంవుంది? నిజంగా మన! తెనుగులో, కాబట్టి యిలాంటి రాత చెల్లిపోయింది, కాని మరో భాషలో అయితే యెంత రగడ జరిగి వుండునో!

౪

హిందీప్రచారం చేస్తూవున్న మనవారి ఉద్దేశాలిలావుండగా ఈ ప్రచారమును ఆదుకొనటలో వుంచడానికి [illegible] కృషిచేస్తూవున్న హిందూస్థానీలు దక్షిణదేశభాషలను చంపేసి హిందీనే యిక్కడ స్థాపించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ విషయంలో ఇంగ్లీషుకీ హిందీకీ చాలా భేదం వుంది. దొరతనంవారికి దేశభాషలవిషయంలో యిలాంటి ద్వేషం కనపడదు. వారు ఇంగ్లీషుకి ప్రాముఖ్యం యిచ్చారంటే వారి వుద్దేశం యేమయినా చాలాకాలంనుంచి అది పనికొచ్చినది, మనమూ అంగీకరిస్తున్నాం. అయినా హిందూదేశభాషలు యిప్పటికీ అభివృద్ధి పొందడానికి కారణం దొరతనమూ, అంతకంటే అధికంగా ఆంగ్లభాషానూ. అయినా ఇంగ్లీషువారికి భాషాదాస్యం కలిగించిందని దేవుళ్లాడుతూ చెప్తున్నాం; కాని హిందీని ప్రజలే నెత్తికెక్కించుకుంటున్నారు. కనక యిదే సందని హిందూస్థానీలు దక్షిణదేశభాషల పీకలు నులిమి వెయ్యడానికి ప్రయత్నిస్తున్నారు. మనవారుకూడా దానికి చాలా తోడ్పడుతున్నారు. ఈ నివేదిక చూడండి.

"బెజవాడ, ఆగస్టు ౫—పై సభవారిసభ ౮—౭—౩౩ తేదీ వుదయం ౯ గంటలకు శ్రీభమరాంబా మల్లేశ్వర గ్రంథాలయభవనమునందు శ్రీమతి దుర్గాబాయమ్మగారి అధ్యక్షతను సమావేశమయి యీ క్రింది తీర్మానములు చేయబడెను. వుపన్యాసములన్నియు హిందీలోనే జరిగెను. మొదట కీర్తిశేషులగు సేఠ్ జమనాలాల్ గారి మరణమునకు విచారమును తెల్పుచు వారి ఆత్మకు శాంతి కలుగుగాక యని ప్రతిపాదన కోరుచూ తీర్మానించిరి. హిందీప్రేమమండలిలు యేర్పరచి దానిద్వారా హిందీప్రచారము విరివిగా జేయించవలెననియు, హిందీ పుస్తక భాండాగారములు ప్రతిచోటను విస్తరించవలెననియు జిల్లాబోర్డులు

[illegible] ఖారి సౌకర్యార్థం వున్నవిద్యార్థులకు
న హిందీని నేర్పవచ్చునని వారి పక్షానందించిన తీర
[illegible] ఆంధ్రదేశమువలో హిందీప్రచారము బాగా
జరిగెననియు, ఒక స్త్రీ ప్రచారకురాలిని బెజవాడ పరి
[illegible] నియమించుటకు తెనని యున్నన్ను, ఆంధ్రరాష్ట్రమునకు ప్ర
క హిందీశాఖను దక్షిణభారత హిందీప్రచారక సమితియు
నిర్ణయించవలెననియు అంగుడు గాను ఒక మీటింగు ప్రత్యే
క [illegible] తెలెననియు, దానికి కన్వీనర్లుగా కార్యదర్శులగు
[illegible]చంద్రఆప్టే మరియు వెంకటసుబ్బారావుగార్లను [illegible]
[illegible] చే [illegible] [illegible] [illegible] [illegible] తీర్మా
మిప్పుడు ప్రచారములో వున్న హిందీ
ము తృప్తికరముగా లేదనియు, దానిని
వృత్తివిద్యలుగా చేర్చరిది అన్నివృత్తు
లవాటికి తగినట్లు హిందీ విద్యావ్యాపకప
వలెనని బాలచంద్రఆప్టేగారు తెచ్చిన తీర
శ్రీయుత దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరా
రు యీతీర్మానమువల్ల యేమీ వుపయోగ
హిందీ తప్ప రెండవ భాష లేకుండ
డల సంతోషించు వారిలో నే
మాత్రం మన స్వభాషయగు తెనుగే సర
తీర్మానం ప్రకారం విద్య నభ్యసిం
దనియు,దీనికి కొంత కాలమ
లేదనియు అందువల్ల యీతీర
నియు ఆదరణలేని తీర్మానము
యు తెలవిచ్చిన మీదట వుప
హరించుకోబడెను

ఇది ఆంధ్రపత్రిక ప్రత్యేకవిలేఖ
X—33 తేదీని [illegible] [illegible]
లో పడింది

ఇందులో వుదహరించబడ్డ ప్రతి
మగుభాషకి గొడ్డలిపెట్టుగా వున్నాయి
[illegible] ఆప్టేగారి తీర్మానము సర్వాపహారకమే
లే దక్షిణదేశభాషలను సంహరించి [illegible]
ముగు గడ్డకి వచ్చిన ఆప్టేగారికి అంతరార్థం
పుట్టకపోవడంలో ఆశ్చర్యంలేదు కాని మం
పంతులుగారి మాట యేం చెప్పకోమూ?
[illegible] విశ్వవిఖ్యాతుడైన పెద్దమనిషి ఆంధ్రభా
[illegible]షయంలో వుండవలసిన-వుండితీరవలసిన భా
[illegible] యిచ్ఛాపూర్వకంగా స్వీకరించి [illegible] ఎంతో
వాళ్ళ పంత [illegible] ఆంధ్రపత్రికను నిలిపివేస్తే
అంధకార బంధుర మైపోతుంది [illegible]
ధుని కాంగ్రెసువాఙ్మయ నిర్మాణ అనేకుల వారితో
పోతాయి ఆంధ్రగ్రంథమాలలు నిలిపిస్తే గొప్ప
కాలు [illegible]కారంలోనే వుండిపోతాయి ఆంధ్రవి
ద్యాపీఠాన్ని కట్టిపెట్టేస్తే ఆంధ్రో జాన-ఇప్పుడిప్పుడే
కొంచెం క్రొత్తకలుగుతూవున్న ఆంధ్రవిజ్ఞానం కొండలా
లో కప్పడిపోతుంది పంతులు గారు [illegible]ని [illegible]
[illegible] ఇంకా యింకా అనేక సంస్థలూ వుపద్రవాలూ సం
భవిస్తాయి అయితే [illegible] [illegible] యీ గ్రంథమాలవల్లా,
యీ పత్రికవల్లా, యీ ఆంధ్రజాతివల్లా వారు కష్టపడుతు
న్నారు గాని సుఖపడిందేమీ లేదు నష్టం పొందుతున్నారు గా
ని లాభం పొందిందేమీ అయినా వారు యీ కష్టంలోనే సౌ
ఖ్యాన్ని, యీనష్టంలోనే ఆనందాన్ని [illegible] యీజా
తిని జూసే సౌభాగ్యాన్ని పొందుతున్నారు ఆంధ్రజాతి అం
టే, ఆంధ్రదేశం అంటే, ఆంధ్రభాషావాఙ్మయాలంటే ఇలా
గ అపూర్వ-అసమాన-అవి[illegible]దైకంతో స్వహస్త పరమా
స్తాలతో [illegible] సృష్టి చేస్తూవున్న నాగేశ్వరరావు పంతులుగా
రు, దేశమంతయు హిందీ తప్ప రెండవభాష లేకుండా
యుండేయెడల సంతోషించువారలలో చేనొకడ నని
హిందీకి అక్రమమైన సంగతి మరొకటలేదు, పంతులుగారు
నిజంగా ఆంధ్రోద్ధారక ప్రముఖులలో ఎన్నలయినా
యారా! నిర్వేదం పొందారా? ఆంధ్రభాషలో వారికి జీవం
కనపడలేదా? యుగయుగాలనుంచి అనేక క్లిష్టపరిస్థితులను
అతిక్రమించుకొని తన అమృతమూర్తిని మహాపర్వత శిఖరంమీద
ప్రదర్శించగలుగుతూన్న తెనుగంటే యీ వైముఖ్యం వారి
కెందుకు కలిగింది?

మనకు స్వస్వరూపజ్ఞానం లేకపోవడం వల్ల కలిగేచిక్కు-
లిన్నన్ని కావు [illegible] అడుగులు వేసే [illegible] వల్ల వ
స్తూవున్న వుపద్రవాలన్నన్ని గాంధిగారు భారతీయుల కంద
రికీ యిప్పుడు సామాన్యభాష వొకటి అవసరం అన్నారు అ
ది హిందీయే అన్నారు అందరూ అది నేర్చుకోవాలన్నారు
ఈ దివ్యబోధమీద కాంగ్రెస్సు ముద్రవేయించారు ఇక
యిది అందరిమీదా-ప్రత్యేకంగా మన తెనుగుదేశంమీద
విరుచుకుపడిపోయింది

X

కాని ఆంధ్రజాతిని పరీక్షించి చూసెండి హిందీని
నేర్చుకోకపోతే అది నశించిపోదు బుద్ధిబలంవుంటే, వారి

[illegible]
వ్యభి
న్నాగ
[illegible]కొవ

ప్రతివిధము

జి.

టెలిఫోను నెం [illegible]
హెడ్ ఆఫీసు —
[illegible]
మెస్సర్సు థామస్ [illegible]
ఏజన్సీలు —[illegible], బె
బ్రాంచి —[illegible]
[illegible]
[illegible]
స్పెషల్ ప్రత్యే
పైకము వాపసు దీసికొ
[illegible]

[illegible]

వితంతు వివాహములు గురించి యిల్లందు విశ్వబ్రాహ్మణుల అభిప్రాయములు

(౧) ఈ లే వరంగల్ తాలూకా వరంగల్ కు చేరిన రం ... పేటలో బ్ర. శ్రీ ... బ్రహ్మాచార్యులు ... బ్ర. శ్రీ ... రామాచార్యులు (హైదరా బాదు) బ్ర. శ్రీ ... వీరయాచార్యులు (వరంగల్) ... లింగబ్రహ్మచార్లు ... వారి యాజమాన్యమున ... జరుపబడిన ... పేటలో వితంతు వివాహము శాస్త్రోక్తముగా జర్గి ... కుమార్ ... గోలకొండ పత్రికలో ... యున్నది.

౧) ఈ వివాహము వేదశాస్త్ర పద్ధతి ననుసరించి చేసి ... నపడుటలేదు. ఇటువంటి వివాహములు జరు... సంఘములో కూడ కొన్ని ... కలుగవ ... యము.

మేలయన

... శ్రీమతి మధురాబాయి ... జరిగినట్లు ఆటివివాహము వధువు ... వల్లనో ఖరకరింది ... సారముగా ... వరణి ... భర్త ... వరణించి ... రామబ్రహ్మాచార్యు ... జమాన్యమున ఈ వితంతువు ... వి ... చున్నది. మరియు వధువు ... ... చిన్న ప్రాయములో ... స్త్రీ తన జీవిత కాలములో ... వివా ... నని తోచుచున్నది.

... ఇంతకుపూర్వము తన పాతివ్రత్యమునకు ... తన భర్త గుణ్జీవా ... యొన్ని ... భరించుకొని ... ముగా భావించుకొని తన సంసారమున ... యిప్పుడు జరుపబడ్డ వివాహమునుబట్టి ... తన సంసారమందు ... తన ... వివాహమాడి తన పాతివ్రత్యమును ... మార్గమాక ... యీ నిజాం రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘమునకు యిదియే ప్రథమమునా ... .

౭) మరియు శాస్త్రోక్తముగా బోధపడుటలేదు. ... తెలిపి ... పెండ్లి చేయుటయా ... వివాహమునకు మంత్రములు ... చదివి చేయవలసిన ... శాస్త్రము లేక ... కాలములో ... వివాహము ... శాస్త్రము ... శాస్త్ర ... యొక్క వివరము ... తెలియజేయగలరని కోరుచున్నాము.

ఇట్లు
విశ్వబ్రాహ్మణ సంఘము
యిల్లందు

తృతీయాంధ్ర మహాసభాహ్వాన సంఘ సభ్యుల పర్యటనము

౧౫-౧౧-౪౩ ఉదయము యిల్లందుకు ... కంటె ... గారితో ... చేరి ... సంఘ స్థాపనకు ... వచ్చిరి ... మహాసభ ... శ్రీ ... రామచంద్రరావుగారు విపులముగా ... విన్నవించిరి. ... రామచంద్రరావుగారి అధ్యక్షతను ... రావుగారు ... ఎన్నుకొనిరి. సమితి కార్యనిర్మాణమునకై ఇంకొకతేదీ నిర్ణయించిరి. తరువాత తృతీయాంధ్ర మహాసభాహ్వాన సంఘసభ్యులుగా చేరగలందులకు విన్నవించుకొంటిమి. ... రామచంద్రరావుగారు తమ అభిమానము వెల్లడించిరి. యిల్లందు తాలూకాలో నొక ఉపసంఘము స్థాపింపగోరితిమి. ఒకటి రెండుమాటలు కేంద్రసంఘమువారిని అడిగి అన్ని ఏర్పాట్లు చేయుదుమని తెల ... యీ ... శ్రీ ... రామచంద్రరావు ... అధారపడియున్నది ... కలవారు తమ ... తో ఆలోచించి ... సేవకై ... ... పూనుకొనవలసినదని ... చేసిరి. ... యిల్లెందు, ... కారపల్లి, ... ఆహ్వాన సంఘమునకు ఎంతయో తోడ్పడవలసినదని విన్నవించుకొనుచున్నాము.

... పక్షమున బాలికల ... తెలంగాణతో ... లిఖితమాస ... పడినది ... దావాపు ... బాలికలు, ఈ ... ముతో ... ఇతర విషయములు ... ప్రకటింపబడు ... వర్గమునుండియు బాలికవర్గమునుండి ... ప్రోత్సాహపూర్వకముగా ... బాలికలనుండి వచ్చువానికే ప్రాముఖ్య ... ఇది స్త్రీ జనాభ్యుదయాభివృద్ధి ... గాన, ... భాగ ... ప్రవేశము ... ముఎ ... యుని

ఇట్లు
... వెంకటేశ్వర్లు బి. ఏ.

[illegible]

[illegible]

స్థానిక వార్తలు

జస్టిస్ నాజరుద్యార్జంగ్ బహాదరుగారి ఇజ్లాసులో

సర్ తేజబహాదరుసప్రూ సర్ ఏ. కృష్ణస్వామిఅయ్యర్ గార్ల క్లైమింగు

గత మెహదుకోజా నవాబు నాజరుద్యార్జంగుగారి ఇజ్లాసులో [illegible] ఘంటలవరకే న్యాయస్థానము మొదలిడెను. ,,జమానతుల్లోఖ్దు'' అభియోగపు కార్యాయి మొదలిడెను. దాని వివరములు క్రింద తెలుపబడుచున్నవి. [illegible]

[illegible]

నావాదము ముగిసెను, సర్ అల్లాడిగారు ప్రస్తుత విషయమును [illegible] జమానతు జప్తి కార్యాయి మొదలిడినారు [illegible]

రాజ ధర్మ [illegible] గారు [illegible] రూపాయిలు సంపాదించు [illegible] ఇంతలో వింతలాభము పొందకోరుచున్నారు గారవ న్యాయస్థానము దీనిని విమర్శించునట్టి [illegible] తీర్పుగా ఇవ్వుటకు సరిపోవిహో కృపచే ప్రార్థించుచున్నాను జమానతుదారు, మధ్యవాదము, తక్షణము [illegible] జమానతు [illegible] కాదు, గాన, అన్నివిషయముల విచారించుచు తీర్పుగావించుట న్యాయస్థానమునకు సాధ్యముగలదు ''

సర్ సప్రూగారి వాదము

[illegible]

[illegible]

ధర్మపత్నీవియుక్తులగు రాజబహద్దర్ రెడ్డిగారి సానుభూతి

బాలికా సంఘమువారి సభ

[illegible]

[illegible] నుభూతి సమర్పించుచు సదరు తీర్మానములు [illegible] రాండ్రచే ఆమోదింపబడెను. తరువాత సభ [illegible] ముగిసెను.

పురపాలక సంఘ ప్రత్యేక సభ

[illegible] సంఘముయొక్క ప్రత్యేక సమావేశము జరిగినది.

మార్పులు

[illegible] మంత్రిగారి ఆజ్ఞానుసారము — క్రింద [illegible] నబడిన విధమున [illegible] మార్పు [illegible]

[illegible] గారు [illegible]

[illegible] గారు [illegible] నుండి [illegible]

[illegible] గారు వరంగల్లునుండి [illegible]

[illegible]

గోలకొండ పత్రిక
శ్రీభావనామ సం॥ శ్రావణ బ॥ ౬
గురువారము

నిజము

మొన్న ఆదివారమునాడు న్యాయశాస్త్రాలలో విశ్వవిద్యాలయవిద్యార్థుల ప్రోలనుపన్యసించుచు, సర్ అల్లాడి కృష్ణస్వామయ్యరుగారు హైద్రాబాదులో హిందూముసల్మానులు బ్రిటిషిండియాలో కొన్ని ప్రాంతములయందువలె సాంఘిక కలహములులేక, పరస్పరమైత్రితో కాలము గడుపుచున్నందుకు మెచ్చుకొనిరి. దైవానుగ్రహమువలన మన హైద్రాబాదు యింతకాలమువరకును హిందూముసల్మానుల సంఘర్షణకు గురికాక హాయిగా యుండగల్గుట ఎడతెగని సాంఘిక కలహములతో విసుగుజెందుచున్న బుద్ధిమంతులగు బ్రిటిషు యిండియావాసులను ప్రత్యేకముగ ఆకర్షించుటలో ఆశ్చర్యమేమియులేదు అయినను మనకీయాశ్చర్యముకాదు ప్రధానము, మనసాంఘిక మైత్రీభావ సుఖమునకు యికమీదట నైనను హాని కలుగకుండు కట్టుదిట్టము చేసికొనవలసిన అవసరమును మన రాష్ట్రాధికారులు గుర్తింపవలయును. ఈ సందర్భమున సర్ అల్లాడిగారు చెప్పినమాట నైర్మల్యకోటినుండి వచ్చినదగుటచే ఎంతో విలువగలదైయున్నది వారు నైర్మల్యదోషమును రాష్ట్రమునకు చీడవలె పట్టుకొనునట్లు జాగ్రత్తపడవలెనని శ్రోతలను హెచ్చరించిరి ఈమాటలోనియర్థము చాల గంభీరము. స్వాయముగా మన హైద్రాబాదు రాష్ట్రమున హిందూముసల్మానులకు సాంఘికసంఘర్షణము కలిగించు [illegible] లేవు అ[illegible]తే అన్యరాష్ట్రియులలో కొందరు స్వార్థపరులగువారి దుష్టభావముల వల్ల మన కట్టి చేటు రాగలదను భయమునకు అవకాశముగలదు. తనమేలుతో సమానముగా [illegible] మేలు [illegible] అన్యరాష్ట్రియుడై [illegible] రాష్ట్రములోని ప్రభుత్వోద్యోగ[illegible] రాష్ట్రియులకే ఒసగవలెన[illegible] [illegible] యాజ్ఞ మొక్క ఆగ్రహము జెందడు. ప్రభుద్ధాంధ్రపత్రిక గత నెల సంచికలో ఈ [illegible] ప్రశంసించుచు వ్రాసిన సంపాదకీయ[illegible] యిందుకొక నిదర్శనము. అయినను, కొందరైనను యితరుల దుష్టభావములవలన మన రాష్ట్రియులకు నష్టకష్టములు కలుగకుండునట్లు ముందు జాగ్రత్త వహించుటఎప్పటికైనను మనకు [illegible] మంచిదేకదా! ఎప్పుడైతే మనలో ఒకవేళ సాంఘిక [illegible] తటస్థించినను అది అన్యరాష్ట్రియులగు కారణముచేతనే గాని మరియొక మార్గమునకాదు అని స్పష్టమైనదో, అప్పుడు మ[illegible] జీవకళతో నుండుటయే సాంఘిక [illegible] మనలో ప్రవేశించ[illegible] [illegible] తేటతెల్లమైనది [illegible] ఉద్య మనాయకు[illegible] ఇదివరకు [illegible] ముల్కీ ఉద్యమ ప్రయోజనము[illegible] [illegible] ముస [illegible] [illegible] రాష్ట్ర ప్రజా[illegible] ను, ప్రభుత్వమువారును ముల్కీ ఉద్యమము మనమధ్య సదా జీవకళతో వర్ధిల్లుచుండునట్లు జాగ్రత్త వహించెదరుగాక.

ఈమధ్య హైద్రాబాదు నగరము న్యాయవాద వృత్తియందు గొప్పఖ్యాతిగాంచిన యిరువురు భారతీయులను సందర్శించి, వారి వచనామృతమును గ్రోలు భాగ్యమును పొందియుండెను. దక్షిణదేశమున సర్ అల్లాడి కృష్ణస్వామయ్యరుగారి ప్రతిభనుగాని ఉత్తరదేశమున సర్ తేజ్‌బహదర్ శప్రూగారి ప్రతిభనుగాని గూర్చి వినియుండని భారతీయుడుండడు. ఇట్టిప్రవీణుల సమక్షదర్శనము లీనమైయుండుటచ్కర్ష సంపాదనోత్సాహము ప్రజ్వరిల్లుటకు తోడ్పడగలదు.

గంగా యమునల వరదలు

ఈ బీహారుకు ఈసంవత్సరము దేవాకాని కష్టములు ఒకటిమీద ఒకటి తోసికొని వచ్చుచున్నవి భూకంపమువల్ల కలిగిన నష్టమునుండి తేరుకున్నదో లేదో యింతలోనే ప్రవాహమువల్లను అతివృష్టివల్లను బాధలు. వార్తలవలన గంగా యమునానదులు ఎంత అధికముగా పొంగియున్నవో ఎన్నియిండ్ల కప్పులును ఎన్నిప్రాణలును ప్రవాహములలో కొట్టుకొని పోవుచున్నవో సూచనగా మాత్రమే తెలియుచున్నది. అనేక స్థలమునుండి వార్తలేనున్న బీహారు రాష్ట్రములో యిదివరకు భూకంపమునుండి తప్పించుకొన్న భాగములందు ఈప్రవాహములు ఎక్కువకార్యము చూపినట్లు బాబురాజేంద్రప్రసాదుగారు తెల్పుచున్నారు అనేక గ్రామములు ప్రవాహమయములైనవట. జనులు చెట్లమీద కాపురము చేయవలసివచ్చుటయు వారిని మంచిచోట్లకు తీసికొనిపోవుటకు పడవలైనను నదిలో పోవుటకు వీలులేకుండుటయు, తలచుకొనిన గుండెలు ఆదరుచున్నవి మానవుడెంతచేసినన చేయవచ్చును గాని ప్రకృతిని జయించినాడు అని చెప్పుకొనుటకు అనర్హుడని ఈవరదలు బలాత్కారముగ బోధించుచున్నవి గంగా యమునా ప్రవాహములవల్ల కలిగిన బాధనుండి జీవములతో తప్పించుకొన్నవారి ఆర్తనాదములు దేశమంతటను వినిపించగలవు

సమకాలికాభిప్రాయము

నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభ

ముూడేండ్లు అజ్ఞాతంగా అడిగిపోయి, అంతరించిందేమో అనుకున్న నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభ మూడవ సమావేశానికి ప్రయత్నాలు జరగడం ఆంధ్రులకు సంతోషప్రదం.

భారతదేశంలోవుండే సంస్థానాలలో హైదరాబాదు రాజ్యంపెద్దది. ఆరాజ్యంలో ఆంధ్రులే అధికసంఖ్యాకులు వలుకుబడి, విద్యా ప్రచారాలను బట్టిచూస్తే ఆప్రభుత్వంలో ఆంధ్రులదే చివరిస్థానం! ఇటీవల ఆంధ్రులు స్వజాత్యభ్యుదయంకోసం ప్రయత్నించి కొన్నిసంస్థలు ఏర్పరిచారు వాటిల్లో ఈ ఆంధ్రమహాసభ ఒకటి. ఈ సభాసమావేశా లింతకుమునుపు రెండుసార్లు సూర్యాపేట, దేవరకొండలలో జరిగాయి, అంతటితో రక్షకభటశాఖవారు ఈసంస్థలో రాజకీయ వాసనలున్నాయని అభిప్రాయపడ్డారు. గాని ఇది నిజంగా రాజకీయసంస్థకాదు. ఆంధ్రుల విద్యా, నైతిక సాంఘిక, వైజ్ఞానిక సంపదలను వృద్ధిచేసి ఆంధ్రత్వానికి పునరుజ్జీవనం, . సాటిజాతుల్లో సమానగౌరవం సంపాదించడమే ఈసభాపరమోద్దేశ్యం.

కాబట్టి ప్రభుత్వమువారికి ఈసంస్థనుగురించి యివ్వబడ్డ సమాచారం ప్రమాద యుక్తమని బాధ్యతగల ఆంధ్రులు ప్రభుత్వమువారి చెవినిల్లు కట్టుకొని పోరాడినందువల్ల సత్యం గ్రహించిన నైజాం ప్రభుత్వమువారు సభాసమావేశానికి అనుజ్ఞయిచ్చారు. దానివల్ల నిజాంరాష్ట్రాంధ్ర జీవనంలో మరో క్రొత్త ఆకు బయటపడ్డది

ఈ సదవకాశాన్ని ఉపయోగించుకుని తమ మండలంలో సభ జరిపించాలని అనేక మండలాలవారు ప్రయత్నించినా చివరకది ఒరంగల్లు జిల్లాలోని ఖమ్మంలో జరుపడానికి నిశ్చయింపబడ్డది. ఖమ్మం మంచి నర్తక కేంద్రం. విద్యావంతులు, ఉత్సాహవంతులున్న చోటు; కనుక అక్కడ సభ జయప్రదంగానే ముగియవచ్చు. శాస్త్రీయ పరిశోధనలు, వెట్టిసమస్య మొదలైన భాషాసాంఘిక విషయాలు అక్కడ చర్చకురావచ్చు. అయినా ఆంధ్రులు కొంచెం ఆవేశం చంపుకుని సభకు పూర్ణంగా స్థాయి చిక్కేవరకు సహజోద్రేకాలు చూపింపక సమయజ్ఞతతో ప్రవర్తించాలి. సముచితమైన విద్యావంతులతో ఏర్పడ్డ ఆహ్వానసంఘం సభను అభూతపూర్వమైన విజయోత్సాహలతో ముగిస్తుందని విశ్వసిస్తూ ప్రాంతీయాంధ్రులకు సంపూర్ణ సహకారం చేయడానికి కోరుతున్నాము.

(ప్రజామిత్ర)

అసెంబ్లీలో దేవాలయ ప్రవేశబిల్లు

రంగయ్యరుగారు తీర్మానమును ఉపసంహరించుకొనుట

సిమ్లా ఆగస్టు ౨౭ —

హరిజనదేవాలయప్రవేశ శాసనమును ప్రతిపాదించుచు రంగయ్యరుగారు కాంగ్రెస్‌వారిని మనసారతిట్టెను. కాంగ్రెసువారు మోసగాండ్రనియు, తమకు లాభకరము గాకపోవుటకు [illegible] హరిజన సమస్యను [illegible] అని ఆయన చెప్పెను సనాతనధర్మ పరాయణులగు హిందువులు తమదేవాలయములు [illegible] అస్పృశ్యులకు దేవాలయములను కట్టించవలెనని ఆయన కోరెను [illegible] ప్రజాభిప్రాయము [illegible] [illegible] ప్రభుత్వమువారికి కృతజ్ఞత తెలిపెను

ఢిల్లీ శాసనసభా సమావేశములో గడపగడపక [illegible] గి, తమబిల్లుకు శాసనసభ్యుల వోట్లు సంపాదించ దలపెట్టిన రాజగోపాలాచారి మున్నగు కాంగ్రెస్‌నాయకులు పత్రికా ప్రకటనద్వారా బిల్లును [illegible] వదలుకొనిరని రంగయ్యరుగారనిరి. వారికి బిల్లులో నమ్మకమైనా లేకపోవలెను, లేదా వారు భీరువులుగానైన యుండవలెను అని ఆయన చెప్పెను [illegible] వలన వారు మహాత్మునికి ద్రోహముచేసిరి. రావుబహద్దూర్ [illegible] సనాతనులైనను దక్షిణదేశము నందలి దేవాలయములలోనికి గాని రాజబహదూరు కృష్ణమాచారిగారి యింటిలోనికి గాని పోజాలరన్నారు కావున కేవలము ఆర్థికాభివృద్ధి మాత్రమే గాక హరిజనులకు మతాభివృద్ధికూడ వుండవలెనని ఆయన చెప్పెను దక్షిణదేశమున బ్రాహ్మణులకంటె బ్రాహ్మణేతరులే అస్పృశ్యులను హరిని యెక్కువగా బాధించుచున్నారని ఆయన చెప్పెను.

ఉపసంహారము

తమకు బిల్లుకు సభలో తెలుపబడిన ప్రబలమైనవలనను, నిమ్నజాతులకే యింగ విషయమయి తగినంత తీక్షత కలుగక పోవుటవలనను తాను బిల్లును ఉపసంహరించుకొనుచున్నానని రంగయ్యరుగారు చెప్పిరి

సభ శనివారమువరకు వాయిదావేయబడెను రేపు శ్రావణ పూర్ణిమ యగుటచే సెలవు

కథానిక చిన్నకథ

ఛీ! వసంతుని వివాహానంతర విద్య!

(రాముడు)

[illegible]

[illegible]

అప్పుడు [illegible]

[illegible]

రాజబహదరు వెంకటరామరెడ్డి గారి సతీమరణ

౧౯ మెహరు సందర్భము నవాబు రిహాను తయార్జంగ్ బహదరు, కొత్వాలుగారు, రాజాబహదరు వెంకటరామరెడ్డి భార్యగారి [illegible] యందు హార్ట్ ఫెయిలై [illegible] నొందిరి.

ఒకసభ ఆగిపోవుట

[illegible]

హైదరాబాదు బజారు ధరలు.

[గోదారవు [illegible]] 29—8—1934

			రు	అ
గోధుములు:—తెలాల్ర		[illegible]	12	8
		వరకు	13	4
డిటో			15	0
బియ్యము:—దొడ్డవి		[illegible]	10	12
		వరకు	11	4
,, నానకరాంలు కొత్తవి		[illegible]	13	8
		వరకు	13	0
డిటో పాతవి			13	8
		వరకు	14	8
,, [illegible] కొత్తవి			14	0
		వరకు	14	4
డిటో పాతవి			15	0
		వరకు	15	4
,, రామసాగరాలు కొత్తవి		[illegible]	13	4
		వరకు	13	8
డిటో పాతవి		[illegible]	0	0
		వరకు	18	12
కందులు	పెద్దవి		10	12
		వరకు	11	0
డిటో	చిన్నవి	[illegible]	10	8
		వరకు	10	10
కందిపప్పు	పెద్ద	[illegible]	15	0
		వరకు	15	8
	చిన్నవి	[illegible]	14	8
		వరకు	14	12
పచ్చపెసలు			10	0
పెసలపప్పు			14	0
		వరకు	15	0
వల్లపెసలు			7	0
		వరకు	8	0
మినుములు			7	8
		వరకు	8	0
మినపపప్పు			14	8
		వరకు	15	0
ఉలవలు			5	4
		వరకు	5	8
జొన్నలు			9	8
		వరకు	9	12
[illegible]			12	4
[illegible]			12	8
		వరకు	12	12
[illegible]			2	0
		వరకు	3	8
పత్తిగింజలు			6	0
		వరకు	6	8
అలసందలు			10	0
		వరకు	11	0
[illegible]			9	8
		వరకు	10	0
బటానీలు			9	0
		వరకు	9	4
[illegible]		[illegible]	21	0
		వరకు	22	0
తెల్లచెక్కెర		[illegible]	23	8
		వరకు	23	0
వేరుశెనగ [illegible]			11	14
		వరకు	12	4
పసుపు	12 సేర్లకు		13	6
		వరకు	13	8
[illegible]		[illegible]	46	0
		వరకు	63	0
చింతపండు			7	4
		వరకు	8	0
[illegible] సొంటివి 16 సేర్లకు			1	12
		వరకు	1	14
అల్లం 12 సేర్లకు			1	8
		వరకు	4	0
వేరుశెనగకాయ			2	0
		వరకు	2	8
నెయ్యి		[illegible]	58	0
		వరకు	59	0
తెల్లగడ్డలు		[illegible]	2	0
		వరకు	3	0
ఎఱ్ఱగడ్డలు పల్లా 1 కి		[illegible]	5	0
		వరకు	6	4
మద్రాసు చెక్కెర	దొడ్డది		13	0
డిటో	సన్నది		13	12
శెనగలు		[illegible]	0	0
		వరకు	11	14
శెనగపప్పు		[illegible]	0	0
		వరకు	15	6

గాంధిమహాత్ముని అరువదియారవ వర్ధంతి

అక్టోబరు నెల 2 వ తేదీ పుట్టినరోజు

బొంబాయి ఆగస్టు 26:—

ఈ సంవత్సరము అక్టోబరు నెల 2 వ తేదీ సోమవారముతో గాంధి మహాత్మునకు 65 యేండ్లు పూర్తియగును. 66 వ వత్సర మాసము ప్రారంభమగును. కాన భారతస్వరాజ్య [illegible] బొంబాయి శాఖవారు సెప్టెంబరు నెల 15 వ తేదీ మొదలు అక్టోబరు నెల 7వ తేదీవరకును బొంబాయిలో ఉత్సవము జరిపెదరు. ఖద్దరువారంతో [illegible] విక్రయించెదరు.

శాసన సభాధ్యక్షునిపై విశ్వాసరాహిత్య తీర్మానము

మధ్యపరగణాల శాసనసభలో తీర్మానము ఓడిపోవుట

నాగపూరు, ఆగస్టు 22,—

మధ్యపరగణాల శాసన సభాధ్యక్షులగు యస్. డబ్ల్యు. ఏ. రిజ్వీగారు సభావ్యవహారములందు పక్షపాత బుద్ధితో వ్యవహరించుచున్నారనియు గవర్నమెంటువారి ప్రాపకము సంపాదించుటకై యత్నించుచున్నారనియు, అందువలన శాసనసభ్యులకు ఆయనయందు విశ్వాసములేదని తెలియజేయు విశ్వాసరాహిత్య తీర్మానమును కేదారుగారు ప్రతిపాదించిరి. కొన్ని యుత్తరముల నుకూడ సభలో చదివిరి. గవర్నమెంటువారి తరఫున కాల్డ్వెల్‌గారిలేచి రిజ్వీగారు నిష్పక్షికముగానే వ్యవహరించుచున్నారనియు గవర్నమెంటువారికి ఆయనయందు విశ్వాసము కలదనియు చెప్పిరి. మహమ్మదీయులు [illegible] గారు లేచి మహమ్మదీయ సభ్యులకుకూడ ఆయనయందు విశ్వాసము [illegible] ప్రతిపాదించిరి.

అధ్యక్షులుకూడ తన వ్యవహారపద్ధతియందు [illegible] చివరకు వోట్లు తీసికొనగా, తీర్మానము ఓడిపోయెను.

బొంబాయి విశ్వవిద్యాలయ విజృంభణము

౧౦ సంవత్సరముల కార్యప్రణాళిక

బొంబాయి, ఆగస్టు ౨౩:—

బొంబాయి విశ్వవిద్యాలయమును విజృంభింపజేసి యెక్కువ ప్రయోజనకారిగా నొనర్చుటకై ౧౦ సంవత్సరములవరకును నిరంతరముగా చేయదగిన ప్రయత్నములతో కార్యవిధానమును తయారు చేయుటకు నేడు బొంబాయి విశ్వవిద్యాలయమువారు ఆమోదించిరి. జనవరి నెలలో సదరు కార్యవిధానమును సిండికేటు సభవారు తయారుచేసి తమకు నివేదించవలసినదిగా సెనేటుసభవారు కోరిరి.

క్రొత్త బంగారుగని కన్పించినదట

హిమాలయ పర్వతశ్రేణులలో నున్నదట.

లండన్ ఆగస్టు 19.—

యమ్. యూరస్ అను రష్యాదేశస్థుడు గొప్ప ఖనిజశాస్త్రవేత్త. అతడిప్పుడు లండనులో నివాసము చేసియున్నారు.

హిమాలయ పర్వతశ్రేణిలో చేరిన కారాకోరం పర్వత పంక్తియందు క్రొత్త బంగారుగని యొకటి తన్మయను ఇంజనీరుకు కన్పించెనట. ప్రపంచ ప్రదక్షిణము చేయుచున్న ఇద్దరు అమెరికను బలాధికారులు యూరస్‌గారిని సందర్శించి యీ గనివిషయమై అడిగిరి.

సదరు అమెరికను లిద్దరు సిమ్లాకు వెడలిరి. సదరుగనిని త్రవ్వించూచి పరిశోధించుటకై తమకు అనుజ్ఞ నొసంగవలసినదని యిండియా గవర్నమెంటువారిని అడుగుటకై వెళ్లిరి. కాని ఆప్రదేశ ప్రాంతము స్వతంత్రత్వమువారికిని అధీనమై యున్నదికాదు. కనుక ఇండియా గవర్నమెంటువా రనుమతించుట కాలంకముండజాలదని యూరస్‌గారు తెలియజేసిరి.

సదరు అమెరికనులకును ఇంజనీరింగు యూరస్‌గారికిని ఒడంబడిక [illegible] జరిగెను.

ఇండియా గవర్నమెంటువారి అనుజ్ఞ లభించినపిమ్మట ఒడంబడిక షరతులను ఆలోచింప బడును.

బొంబాయి గవర్నరుగారి యింటిఖర్చు

రు. 1,40,000 ఖర్చు తగ్గింపబడెను.

పూనా, ఆగస్టు 23.—

బొంబాయి గవర్నరుగారి యింటిఖర్చు విషయమై బొంబాయి శాసనసభలో చర్చవచ్చెను [illegible]

గవర్నరుగారి యింటిఖర్చులో రు 1,40,000 లు తగ్గింపబడినది.

ఒకస్త్రీకి ఒక ప్రసవమున నలుగురు మగపిల్లలు పుట్టుట

ఒకే [illegible] ప్రసవమున నలుగురు శిశువులు పుట్టిరి

కండి, ఆగస్టు ౨౨.—

[illegible] అను ఒకని భార్య [illegible] ప్రసవించినప్పుడు ఒకే ప్రసవమున నలుగురు శిశువులు పుట్టిరి. వీరిలో ఇద్దరిప్పుడు జీవించియున్నారు. ఇప్పటికి మూడు ప్రసవమైనది. నలుగురు పురుషశిశువులు పుట్టిరి ఇద్దరు జీవించియున్నారు.

సి. ఎఫ్. ఆండ్రూసుగారు రానుండుట

తక్షణము మహాత్ముని దర్శించుటకు వెళ్లును.

బొంబాయి, ఆగస్టు 28:—

సి. ఎఫ్. ఆండ్రూసుగారు తూర్పు ఆఫ్రికా నుండి [illegible] వచ్చి తక్షణము గాంధి మహాత్ముని చూచుటకు వార్ధా వెళ్లును.

కన్నకొడుకును చంపుట

మాస్కో, ఆగస్టు 24:—

యువజనసంఘ సభ్యుడగు [illegible] అను [illegible] తన తల్లిదండ్రులపై సాక్ష్యము [illegible]. ఇతడు [illegible] అను చిన్న పట్టణములో తన తల్లిదండ్రులతో [illegible] పత్రికలో వ్రాసెనట. దానితో తల్లిదండ్రులాతనిని చంపిరట. కొంతకాలము [illegible] బాలుని శవము కాన్స్టేబులు కన్పించెను. [illegible] కుటుంబముల [illegible] వారు [illegible] తెలుపుచున్నారు. [illegible] శవమును పడవేసిరి. [illegible] తన గతికూడ సోదరునిగతి యగునేమోయను భయముతో నాతడు మాట్లాడక ఊరకుండెను. కాని చివరకు నిజమును వెల్లడింప నిశ్చయించుకొనెను.

భారత కాంగ్రెసు మహాసభకు ఏర్పాటులు

నాలుగువేలమంది ప్రతినిధులకు బసలు నిర్మింపబడుచుండుట

బొంబాయి, ఆగస్టు 23.—

సేఠు [illegible] నారిమన్‌గారి అధ్యక్షతక్రింద సన్మానసంఘ కార్యనిర్వాహక సంఘసభ జరిగినది. [illegible] ప్రతినిధులకు బసలను [illegible] సంఘమువారు అంగీకరించిరి. 4000 మంది ప్రతినిధులును ప్రేక్షకులును బసచేయుటకు తగిన శిబిరమును భారతకాంగ్రెసు కార్యసంఘ సభ్యులకును విశ్రాంతి [illegible] కుటీరములను నిర్మించుటకు సంఘమువారు నిశ్చయించిరి.

నడివీధిలో భోగమేళం పోలీసువారిపై తిరుగుబాటు

లాహోరు, ఆగస్టు 24.—

లాహోరుజిల్లాలో [illegible] యందు గత ఆదివారమునాడు గొప్ప తిరునాళ్లు జరుగుచుండెను. ఆసందర్భములో ఒక భోగంపిల్ల గజ్జెకట్టి నాట్యమాడుచుండెను. వేలకొలది జనులు గుంపుగూడి వినోదమును చూచుచుండిరి. రహదారికడ్డముగా నిలువబడియున్న జనులను తరిమివేయుటకై పోలీసువారు యత్నించగా జనులు పోలీసువారిపై తిరుగుబాటుచేసిరి. కొందరు పోలీసులను చౌకీదారులను లాఠీలతోను కూలములతోను కొట్టిపడిచిరి. చౌకీదారుకు గాయములు తగిలెను. గుంపులోనున్న కొందరు పోలీసులకు కూడ కొలది దెబ్బలు తగిలెను. గుంపులోనున్న కొందరు పోలీసులకు తోడ్పడి నేరస్థులపట్టుకొనిరి.

బంగారు ఎగుమతి నిలుచుట

బొంబాయి ఆగస్టు 26—

ఈవారముగూడ ఇండియానుండి బంగారము ఏమియు ఎగుమతికాలేదు. 1931లో ఇంగ్లాండు బంగారపుప్రమాణమును విడిచినప్పటినుండి ప్రతివారము కొల్లగ ఎగుమతి జరుగుచుండెను. [illegible] ఎగుమతి [illegible] ఇది రెండవవారము.

విమానయానము యేర్పాటులు

ఇండియా ప్రభుత్వమువారి స్కీము

సిమ్లా ఆగస్టు 24.—

శాసనసభలో ప్రశ్నోత్తరముల సమయమున సర్ ఫ్రాంకునాయిసుగారు తెలిపిన సివిలు ఏవియేషను విధానము రేపు అసెంబ్లీ ఆర్థిక స్థాయిసంఘము వారికి దాఖలు చేయబడెను. మొత్తముఖర్చు మూడేండ్లలో ౯౩½ లక్షలు ఇందు ౫౭౬ లక్షలు విమానములకు, ౧౯½ లక్షలు భూగోళశాస్త్రమునకు, వాయువార్తల యేర్పాటులకు 10 లక్షలు వినియోగింపబడును. నేలమరమ్మత్తునకు ఖర్చు పెట్టి దానిని పెట్టుబడిలో చేర్చెదరు.

శరత్ చంద్ర బోసుగారి విడుదల

హోము మెంబరుమొదుటకు రాయబారము

వెడలనుండుట

సిమ్లా, ఆగస్టు 24;—

శ్రీయుత శరత్ చంద్రబోసుగారి విడుదల కై బహిరంగ విచారణగాని కోరుచు నిటీవల కలకత్తాలో బహిరంగసభయందు గావింపబడిన తీర్మానము సందర్భమున అసెంబ్లీలో బెంగాలు సభ్యులు రాబోవు వారమందు హోముమెంబరు మొదుటకు రాయబారము వెడలెదరు. ఈ రాయబార వర్గమునకు ప్రభుత్వమువారు తమ యుద్దేశము ను పూర్తిగ బోధపరచెదరని తలంపబడు చున్నది. శరత్ చంద్రబోసుగారు అసెంబ్లీ యెన్నికకు కాంగ్రెసు అభ్యర్థినిగ నిలుచుట కంగీకరించుటబట్టి, యీ రాయబారమున కెక్కువ ప్రాముఖ్యమివ్వబడినది.

పండిత రామచంద్ర శర్మగారి ఉపవాసము

21 వ రోజు

బొంబాయి ఆగస్టు 25.—

"రామచంద్ర శర్మగారికి మొన్న రాత్రి సరిగా నిద్రపట్టలేదు చాల బాధపడిరిగాని నిన్న ఉదయము స్థిమితము కలిగినది, నీళ్లలో నారింజపండు రసమును చెక్కెరను కలిపి త్రాగుటకు కూడ నిన్న శర్మగారంగీకరింపలేదు నిన్న రాత్రి కూడ సరిగా నిద్రపట్టలేదు ఆసనముగుండ ఉప్పు నీళ్ల యింజక్షనుల నిచ్చెదమనినను గూడ నేడతడు తిరస్కరించెను నేను 21 వరోజు అతడు చాల నీరసముగానున్నాడు మౌనవ్రతము నవలంబించెను" అని నేడు ఉదయమున డాక్టరు ధ్రువగారు ప్రకటించిరి.

సత్యాగ్రహ ఖైదీలు ఎన్నికలకు నిలువవచ్చునా?

ఇది వ్యక్తులనుబట్టి నిర్ణయింపబడును.

సత్యాగ్రహమున పాల్గొని శిక్షింపబడిన వారు అసెంబ్లీ ఎన్నికలకు నిలువవచ్చునాఅనికొందరు యిచటి ప్రభుత్వాధికారుల నడిగిరి దీనిని గూర్చి ఒక ప్రకటన చేయవీలులేదు. విడివిడిగా వ్యక్తులు దొరతనమువారి అనుమతికోరినచో అప్పుడు దొరతనమువారు ఉత్తరువులను చేసెదరు. వారము రోజులలోగా కొన్ని నిర్ణయములు జరుగును. అని అధికారులు తెలిపిరి.

మహాసభలు (కాన్ఫరెన్సులు) విషయ నిర్ణయము

(ఒక లేఖ)

ఇప్పటికాలమున ప్రజాభిప్రాయమును ప్రకటించుట కొక ముఖ్యసాధనము ఉపన్యాసవేదిక యని యెల్లరు నంగీకరించియున్నారు. ఇట్టిమహాసభలు, ఒకదేశమువారి లేక ఒక ప్రాంతమువారి, లేక ఒకమండలమువారి, లేక యొకతాలూకావారి యభిప్రాయములను ప్రకటించునవిగా నుండవచ్చును, లేక వివిధవృత్తులవారి లేక యొకకులము వారి లేక యొక శాఖ వారి యభిప్రాయములను తెలుపునవి కావచ్చును, మొత్తము మీద ఏదైన సాధారణ ఆదర్శమునకు [illegible] భావములను మనోరథములను బయలుపరచు గొప్పసభల నుఇంగ్లీషున కాన్ఫరెన్సులని పిలుచుచున్నాము వీనినిమనము తెనుగున మహాసభలనుచున్నాము రాబోవు మన ఆంధ్రమహాసభయు ఇట్టిదే ఇది నిజాము రాష్ట్రమున నివసించు ఆంధ్రుల మనుగడయొక్క కష్టనిష్ఠురములను గురించి ఆలోచించుటకై కొన్ని నిర్ణయములు చేసికొనుటకై సమావేశము కానున్నది. [illegible] మన ఆంధ్రసోదరులలో ప్రముఖులకేగాక అందరును తెలుసుకొనదగిన కొన్ని ముఖ్యాంశములు వ్రాయుచున్నాము. వానిలోను విషయనిర్ణయమును గురించియే ప్రస్తుతము ఈవ్యాసమున వ్రాయుట [illegible]

ఆహ్వానసంఘము

ఏదైనయొక స్థలమున మహాసభ జరుపతలచినచో [illegible] అక్కడ "ఆహ్వానసంఘము" స్థాపించెదరు. వీరు ఆరంభమున కొలది మంది [illegible] ఆహ్వానసంఘముయొక్క సభ్యులుగా [illegible] ఆహ్వానసంఘము [illegible] ఒక తాలూకాలో, జిల్లాలో [illegible] ఆహ్వానసంఘ సభ్యులు [illegible] చెల్లించవలయునని నిర్ణయింతురు. అట్టివారందరు మహా సభవారు [illegible] అయినను ఇట్టి [illegible] మహాసభా కార్యములను ఏర్పాటు చేయుటయు [illegible] కష్టముకనుక ఆహ్వానసంఘము యొక్క కార్యనిర్వహణము కొలదిమందిగల యొక కమిటీస్వాధీనమున నుంచబడును. వీరు వివిధ కార్యముల [illegible] ఉపసంఘములను నిర్ణయించు దురు [illegible] సభామందిర నిర్మాణము, [illegible] ప్రచురణము. తీర్మానముల సిద్ధపరచుట [illegible] ఈ ఉపసంఘములు [illegible] కార్యనిర్వహణ సంఘము [illegible] యంగీకారము పొందుచుండును [illegible]

విషయ నిర్ణయము

[illegible] ఇద్దరో ముగ్గురో [illegible] యుపసంఘమువారి [illegible] సిద్ధపరుపబడి, కార్యనిర్వాహక సభవారి యభిప్రాయమునకు [illegible] "చిత్తుతీర్మానము"ల రూపమును ధరించియుండును దీనిని నిర్ణయించుటలో ఉపసంఘమువారి యభిప్రాయములే కాక, కార్యనిర్వాహక సంఘమువారి యభిప్రాయములే కాక, సాధారణముగా మహాజనుల యభిప్రాయములను [illegible] అదెట్లనగా, ఆహ్వానసంఘమువారు మహాసభయొక్క ప్రకటనము [illegible] "మహాసభలో రాదగినవిషయములను గురించి సూచనలుచేయ [illegible] తీర్మాన రూపమున వ్రాసి ఆహ్వానసంఘ కార్యదర్శికి పంపగోరుచున్నాము" అని వ్రాయుట [illegible] వచ్చిన సూచనలను, వ్యక్తులుగాని సంఘములుగాని పంపిన సూచనలను కూడ కార్యనిర్వాహక సంఘమువారు దృష్టిలోనికి తీసికొని మొత్తము చిత్తుసూచనలు సిద్ధపరచెదరు మహాసభవారి తీర్మానములకు ఈ చిత్తు ఒక ప్రాతిపదిక మాత్రమే ఇదియే విషయముల [illegible] తలంపవలెను [illegible]

రెండవ దశ

మహాసభలో వాదవివాదములు జరుపుటకు [illegible] టకు అధికారము గలవారికి డెలిగేట్లు (ప్రతినిధులు) అని పేరు ఆహ్వాన సంఘమువారే ఆహ్వాన సంఘసభాసదులు [illegible] ము చెల్లించవలయునని నిర్ణయించిన విధముననే ప్రతినిధులు ము ఇంతయని నిర్ణయించ వలయును [illegible] చెల్లించినవారికి డెలిగేటు టిక్కెట్టుండును మహాసభఆరంభములో ఆహ్వాన సంఘాధ్యక్షుని యుపన్యాసమగును తరువాత అధ్యక్షుని యెన్నికజరుగును అధ్యక్షోపన్యాసమైన తరువాత వివిధప్రాంతములనుండియు ప్రధానస్థలములనుండియు సభలో ప్రవేశించిన ప్రతినిధులు తమలోనుండి [illegible] సుమారు ౫౦ మంది యను కొనుడు]

విషయ నిర్ణాయకసభగా ఎన్నుకొనెదరు వచ్చిన ప్రతినిధు లు [illegible] విషయముల నిర్ణయించుట

[illegible] యగునుగాని మొత్తముగా పని పూర్తికాదు. [illegible] చేసెదరు [illegible] మొత్తముగా [illegible] జిల్లాల యందరితో [illegible] చెప్పినచో [illegible] అధ్యక్షుడు ప్రతినిధులలో [illegible] ఆహ్వాన సంఘ కార్యనిర్వాహక సభవారును అధ్యక్షుడును చేర్చబడి మొత్తమువారందరు తరువాత [illegible] సభ ఆరంభింతురు

ఈసభవారియొక్క కార్యనిర్వాహక సభవారు సిద్ధపరచిన చిత్తుతీర్మానములు పెట్టబడును ఈసభకు మహాసభాధ్యక్షుడు అధ్యక్షుడుగా నుండును స్థాయిసంఘకార్యదర్శియే కార్యదర్శిగా పనిచేయును (మన ఆంధ్రమహాసభవిషయము లో స్థాయిసంఘము గా ఆంధ్రజనకేంద్ర సంఘమే యని పాఠకులు తెలిసికొనవలయును) ఈసభయొక్క పనులివి

౧ ఒక్కొక చిత్తుతీర్మానము నుచదివి, అవసరమున్నచో [illegible] మార్పులతో అంగీకరించుట, లేక నిరాకరించుట

౨ క్రొత్తతీర్మానమును తెచ్చుట, దానిపైన చర్చచేసి నిలుపుట, మార్చుట లేక నిరాకరించుట

3 నిరాకరింపబడిన ఏదైన తీర్మానమును మహాసభలో ప్రవేశపెట్టెదనని [illegible] పట్టుబట్టినయెడల ఆతీర్మానమును మహాసభలో చర్చకుపెట్టవలయును

౪ విషయనిర్ణాయక సభలో జరుగుతీర్మానములు బహిరంగముగా [illegible] ఇట్టియుండును

౫ ప్రతితీర్మానముపైనను మాటాడువారెవరో నిర్ణయించుట

౬ తీర్మానములేకాక మహాసభలో జరుగవలసిన కార్యక్రమము వీరే నిర్ణయించుదురు

ఈ విధముగా సిద్ధమైన తీర్మానముల చిత్తు అనగా కార్యక్రమముప్రకారము మహాసభా కార్యములు జరుగవలయును. [illegible] విషయనిర్ణయముయొక్క రెండవది [illegible]

విషయనిర్ణయము ఎట్లుగునను అంశమునుగూర్చి [illegible] మిత్రులు ఈ క్రిందిప్రశ్నములు చేసియున్నారు

౧ మహాసభయందు తీర్మానముల ప్రవేశపెట్టు అధికారము వీరికియుండును?

౨ సూచింపబడిన తీర్మానముల [illegible] మహాసభయందు ప్రవేశపెట్టతగినవి లేక తగనివి [illegible] నిర్ణయించుటకు అధికారముగలిగిన విషయనిర్ణాయకసభ యెందెట్టివారు సభ్యులుగనుందురు?

3. విషయనిర్ణాయకసభ యెన్నుకొనబడుటకు [illegible] పద్ధతి యేమి?

ఈ ప్రశ్నలకు సమాధానముగా వివరములు వ్రాయుబడినవి. [illegible]

ప్రతి మహాసభకును ఒక విధానము (Constitution) అంగీకరించి ప్రకటించుటజరుగును దానిలో నియమముల ప్రకారమే విషయనిర్ణాయక సంఘము ఏర్పడును ఆంధ్రమహాసభయొక్క దేవరకొండ సమావేశమునందు అంగీకరింపబడిన 30 వ తీర్మానము ఈ ప్రకారము [illegible] హాసభయందు ఇట్టివిధానము ప్రవేశపెట్టబడి అంగీకారము పొందును ఆ తరువాత దానిప్రకారమే కార్యములు జరుగగలవు. పైన వ్రాసిన వివరములు సామాన్యముగా అన్ని మహాసభలందు వాడుకలోనున్న సాంప్రదాయము ననుసరించి వ్రాయబడినవి
